విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,


అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక
అనంతపురం 5 శ్రీ సత్యసాయి
శుక్రవారం 24 అక్టోబర్ 2025

# పత్రికా విలేకరి శ్రీనివాసులను పరామర్శించిన వైసిపి నాయకులు



యాడికి, అక్టోబర్ 23(అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రానికి చెందిన పత్రికా విలేకరి జానపాటి శ్రీనివాసులు ( ప్రెస్ సీనా ) గత 20 రోజుల క్రితం అనంతపురంలో బైక్ యాక్సిడెంట్ లో గాయపడి బెంగళూరులోని ఒక ప్రైవేట్ హాస్పిటల్ నందు చికిత్స చేయించుకుని ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న వైఎస్ఆర్సిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ బొంబాయి రమేష్ నాయుడు, యాడికి ఉపసర్పంచ్ కాసా చంద్రమోహన్ యాడికి లోని శ్రీనివాసులు ఇంటికి వెళ్లి పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో ఎంపీటీసీ సభ్యులు వెంకట నాయుడు, అవుకు నాగరాజు, గొడ్డుమర్రి రామ్మోహన్, గుంత తిరుపతి మరియు చిట్టెంరెడ్డి బాల్ రెడ్డి, దూద్ వలి, అవుకు భార్గవ్ తదితర వైసిపి నాయకులు పాల్గొన్నారు

# శ్రీ సాయిబాబా ఆలయంలో వనభోజనాలు



యాడికి, అక్టోబర్ 23(అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలోని శ్రీ సాయిబాబా ఆలయంలో యాడికి మండల కేంద్రానికి చెందిన గంగవరం చంద్రయ్య శెట్టి కుమారుడు గంగవరం గుణ కార్తీక మాసం సందర్భంగా సాయిబాబా ఆలయంలోని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయంలోని రావి మద్ది ఉసిరి టెంకాయ బిల్వ అశ్వర్థ మొదలైన దేవత వృక్షాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలోని స్వామి వారి భక్తులకు దాదాపు 500 మందికి వనభోజనాలు ఏర్పాటు చేశాడు

# శ్రీ మార్కండేయ స్వామికి ప్రత్యేక పూజలు



యాడికి, అక్టోబర్ 23(అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలోని శ్రీ మార్కండేయ స్వామి దేవాలయంలో గురువారం పద్మశాలీయ వంశస్తుల ఆరాధ్య దైవం శ్రీ మార్కండేయ స్వామికి యాడికి మండల కేంద్రానికి చెందిన మార్కండేయ స్వామి ఆలయ వైస్ ప్రెసిడెంట్ శ్రీ కాల్వ శ్రీనివాసులు కార్తీక మాసం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజాది కార్యక్రమాల అనంతరం కాల్వ శ్రీనివాసులు కుటుంబ సభ్యులు భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ ప్రెసిడెంట్ జానపాటి గురుస్వామి, సెక్రటరీ లింగంపల్లి నాగ రంగయ్య, జాయింట్ సెక్రటరీ పోకూరు చిట్టి, ట్రెజరర్ కుంటుమల్ల ఫణీంద్ర బాబు, కాల్వ గోవిందరాజులు, గోరంట్ల తులసీదాస్, వద్ది రాజశేఖర్, అవ్వారు మల్లికార్జున, పామిశెట్టి బాలయ్య, చింతా ఓబుల కొండయ్య, చారుగుండ్ల చెన్నప్ప, కుండా లక్ష్మీనారాయణ, జానపాటి ప్రసాద్, బాలకృష్ణ, రామాంజనేయులు తదితర బంధుమిత్రులు పాల్గొన్నారు

# జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీలు




పుట్టపర్తి, అక్టోబర్ 23 (అనంత ప్రభ)
జిల్లా వ్యాప్తంగా గురువారం సాయంత్రం పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు. జిల్లాలో ప్రజల భద్రత, రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీసులు విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. ప్రతి రోజు సాయంత్రం జిల్లా వ్యాప్తంగా విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా వాహనాల తనిఖీలు, ఫుట్ పెట్రోలింగ్ లు చేపట్టారు. ప్రధానంగా రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన చేశారు. హెల్మెట్ , సీట్ బెల్టు ధరించాలని, డ్రంకన్ డ్రైవింగ్ లకు దూరంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా రోడ్డు సేఫ్టీ ఉల్లంఘనలపై చర్యలు తీసుకున్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా పోలీసులు పలు జాగ్రత్తలు సూచనలు చేశారు.

# అనంతలో 'వైఎస్ఆర్సీపీ ప్రజా ఉద్యమం' పోస్టర్లు విడుదల



అనంతపురం, అక్టోబర్ 23 (అనంత ప్రభ)
ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా "వైఎస్ఆర్సీపీ ప్రజా ఉద్యమం'పై రూపొందించిన పోస్టర్ను అనంతపురంలోని వైసీపీ జిల్లా కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులతో కలిసి ఆవిష్కరించిన వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

అనంత కామెంట్స్ :
ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ విజయవంతంగా కొనసాగుతోంది.
ఈనెల 28వ తేదీన అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీలు చేపడుతున్నాం.
ఈ ప్రజా ఉద్యమంలో మేధావులు, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు పాల్గొనాలని కోరుతున్నాం.
టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలు కూటమిగా ఏర్పడి అధికారంలోకి వచ్చాయి.
16 నెలలుగా కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తోంది.
కూటమి ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయింది. ఎక్కడ చూసినా అక్రమాలు, దౌర్జన్యాలు రాజ్యమేలుతున్నాయి.
వైఎస్ జగన్మోహన్రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలల నిర్మాణం చేపట్టి 5 అందుబాటులోకి తెచ్చారు. మరో రెండు కళాశాలలు ప్రారంభానికి సిద్ధంగా ఉంచాం.
చంద్రబాబు సీఎం అయ్యాక రాష్ట్రంలో 10 కళాశాలలను తన అనుయాయులకు కట్టబెట్టేందుకు జీవో కూడా ఇచ్చారు.
ప్రజాధనం, ప్రభుత్వ ఆస్తులను నిలువు దోపిడీ చేయడం కోసమే పీపీపీ పేరుతో చంద్రబాబు భారీ స్కాంకు తెరతీస్తున్నారు.
ప్రభుత్వ ఆధ్వర్యంలోనే మెడికల్ కళాశాలలు ఉంచాలన్న డిమాండ్తో వైఎస్ జగన్మోహన్రెడ్డి నాయకత్వంలో ప్రజా ఉద్యమం చేస్తున్నాం.
రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాల సేకరణ ఓ యజ్ఞంలా కొనసాగుతోంది. ఇంకా ఉధృతం చేయడంలో భాగంగా అక్టోబర్ 28వ తేదీన అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీలు నిర్వహించి ఆర్డీఓలు, తహశీల్దార్లకు వినతిపత్రాలు అందజేస్తాం.
అనంతపురంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం నుంచి ఆర్డీఓ కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగుతుంది. మేధావులు, ప్రజా సంఘాలు, విద్యార్థులు, యువత, రాజకీయ పార్టీలు అందరూ భాగస్వాములు కావాలని కోరుతున్నాం.
సుదీర్ఘకాలం సీఎంగా ఉన్న చంద్రబాబు ఒక్క ప్రభుత్వ మెడికల్ కళాశాలలను తీసుకురాలేదు.
రాష్ట్రంలో 18 ప్రైవేట్ మెడికల్ కాలేజీలు ఉంటే 12 కళాశాలలు చంద్రబాబు పాలనలోనే అనుమతి వచ్చాయి.
గతంలో ప్రైవేట్ మెడికల్ కళాశాలలను ప్రోత్సహించిన చంద్రబాబు.. ఇప్పుడు ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేట్కు అప్పగిస్తున్నారు.
ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను ఆపే వరకు వైయస్ఆర్సీపీ పోరాటం కొనసాగుతుంది

# ఐ.ఈ. సి. ఇంటెన్సిఫైడ్ క్యాంపెన్ అవగాహన ప్రోగ్రాం




రాయదుర్గం , అక్టోబర్ 23 (అనంత ప్రభ)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ,మాస్ ఎడ్యుకేషన్ స్వచ్ఛంద సంస్థ మరియు హెడ్ మాస్టర్ అనిల్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఏ.పి.ఎ మ్.ఎస్ .స్కూల్ లో ఎయిడ్స్ పై నియంత్రణ అవగాహన ప్రోగ్రాం జరిగింది.
ముఖ్యంగా ఐ. ఈ. సి. ఇంటెన్సిఫైడ్ క్యాంపెన్ హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై, సుఖవ్యాధులు , క్షయ వ్యాధి, డ్రగ్స్, మాదకద్రవ్యాల పైన, అవగాహన కార్యక్రమం స్కూల్ లో నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమములో భాగముగా విద్యార్థులను, ఉద్దేశించి హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబందం గూర్చి, సుఖ వ్యాధులు మరియు చికిత్స గూర్చి, చెడు వ్యాసనాలు డ్రగ్స్, మాదకద్రవ్యాల అలవాటు నో చెప్పండి. అలానే కండోమ్ యొక్క ఉపయోగము గూర్చి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ ఏక్ట్ 2017, ఏ ఆర్ టి మందులు,
ఏ. పి. సాక్స్ యాప్ టోల్ ఫ్రీ నెంబర్ -1097 గూర్చి, గోవర్నమెంట్ హాస్పిటల్ ఉచిత సేవలు తెలుపుతూ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది అలానే హెచ్.ఐ.వి/ఎయిడ్స్ కరపత్రాలు, అక్కడున్న ఉపాధ్యాయులు కు డిస్ట్రిబ్యూషన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో,ప్రాజెక్ట్ మేనేజర్ నీలకంఠ,అకౌంటెంట్ లోకేష్,హెడ్ మాస్టర్అనిల్, ఉపాధ్యాయులు,మాస్ ఎడ్యుకేషన్ ఔట్రీచ్ వర్కర్ ఇందిరమ్మ, పీర్ ఎడ్యుకేటర్స్ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

# చాముండేశ్వరి బ్యూటీ పార్లర్ ప్రత్యేకత




అనంతపురం, అక్టోబర్ 23 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా కేంద్రంలోని కళ్యాణదుర్గం బైపాస్ లో నందు ఉన్న చాముండేశ్వరి బ్యూటీ పార్లర్ నందు మహిళలకు, మహిళ యూత్ కి ప్రత్యేక వైద్య నిపుణులచే శిక్షణ పొందిన మరియు గుర్తింపు పొందిన బ్యూటీ పార్లర్ ఉత్పత్తులతో ఎలాంటి సైడ్ ఎఫెక్ట్ లేకుండా అందరికీ అందుబాటులో ఉండే విధంగా శ్యామ్ బ్యూటీ పార్లర్ నందు ఫేస్ బ్లీచ్, హెయిర్ కట్స్, ఫెసియల్, వెక్సింగ్, త్రెడ్డింగ్, మేకప్, స్కిన్ కేర్, హయ్ బ్రోస్, స్పెషల్ హైడ్రా ఫేషియల్, పెడిక్యూర్,మేని క్యూ, వ్యాక్సిన్, ఫేస్ వెడ్డింగ్, మెహందీ, ప్రొఫెషన్ మేకప్, హెయిర్ కలర్, హెడ్ మసాజ్, సారీ డ్రాపింగ్,లలో బెంగళూరు, హైదరాబాద్ లాంటి పెద్ద నగర బ్యూటీ పార్లర్లో అత్యంత నైపుణ్యత అనుభవం కలిగిన ఎలాంటి సైడ్ ఎఫెక్ట్ లేకుండా అనంతపురం నగరంలోని కళ్యాణ్ దుర్గం బైపాస్ సర్కిల్లో మహిళల కోసం ప్రత్యేకంగా శ్యామ్ బ్యూటీ పార్లర్ పెట్టడం జరిగింది. అలాగే ఈ బ్యూటీ పార్లర్ నందు శిక్షణ పొందడానికి ఆసక్తిగల మహిళలకు మరియు మహిళ యూత్ కు ప్రత్యేక ట్రైనింగ్ కూడా ఇవ్వబడును. మరిన్ని వివరాలకు ఈ 7799175041 నంబర్ ను సంప్రదించగలరు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరము




యాడికి, అక్టోబర్ 23(అనంత ప్రభ)
యాడికి మండలం రాయలచెరువు గ్రామంలోని లయన్స్ క్లబ్ కార్యాలయం నందు రాయల చెరువు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బెంగళూరు శంకర కంటి ఆసుపత్రి వారి సహకారంతో గురువారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతినెల ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ శిబిరానికి దాదాపు 60 మంది కంటి పరీక్షలు చేయించుకోగా వారిలో 30 మంది ఆపరేషన్కు ఎంపిక కావడం జరిగిందని వారిని బెంగళూరుకు తీసుకువెళ్లి ఉచితంగా ఆపరేషన్లు చేయించి వారి గమ్యస్థానాలను చేర్చడం జరుగుతుందని తెలిపారు. గత నెలలో ఆపరేషన్లు చేయించుకున్న వారికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శంకర కంటి ఆసుపత్రి సిబ్బందికి లయన్స్ క్లబ్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ శిబిరానికి వచ్చిన అందరికీ ట్రెజరర్ అల్లా బకాష్ బోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ రామనాథ్, రవి కుమార్ రెడ్డి, సత్యనారాయణ, రవిప్రసాద్, ఇస్మాయిల్, శేషానంద రెడ్డి, సూర్యనారాయణ, దివాకర్ రెడ్డి, ఎల్ఐసి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టుల సమస్యలపై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే అమిలినేని




కళ్యాణదుర్గం, అక్టోబర్ 23 (అనంత ప్రభ)
కళ్యాణదుర్గం నియోజకవర్గంలో పనిచేస్తున్న ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఉదయం ప్రజావేదిక నందు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారిని కలసి వారి సమస్యలను విన్నవించారు.. అందులో ముఖ్యంగా ఎన్నో ఏళ్లుగా జర్నలిస్ట్ లకు స్వంత ఇంటి స్థలం, పక్కా ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్నారని, కళ్యాణదుర్గంలో ప్రెస్ క్లబ్ ఏర్పాటు, అలాగే రిటైర్ అయిన జర్నలిస్టులకు పింఛన్ వర్తింపజేయాలనీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు తప్పకుండా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి వాటిని తప్పకుండా జరిగేలా చూస్తానని హామీ ఇచ్చి సాయంత్రానికే జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ కుమార్ గారిని వారి కార్యాలయంలో కలసి జర్నలిస్టుల సమస్యలను తెలిపారు..తప్పకుండా జర్నలిస్టులకు ఇంటి స్థలం, పక్కా ఇళ్ల నిర్మాణం, ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు సీనియర్ జర్నలిస్ట్ లింగప్రసాద్ కు ఫోన్ చేసి కలెక్టర్ గారితో మాట్లాడించడం జరిగింది.

# 41 వ పుట్టినరోజు వేడుకలను జరుపుకున్న అమిద్యాల రాజేష్



ఉరవకొండ, అక్టోబర్ 23(అనంత ప్రభ)
ఉరవకొండ నియోజకవర్గం ఉరవకొండ మండలం అమిద్యాల గ్రామం వైసీపీ నాయకులు అమిద్యాల రాజేష్ 41 వ జన్మదిన వేడుకలను గురువారం రోజున అనంతపురంలోని మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి తన స్వగృహంలో యువనేత ప్రణయ్ రెడ్డి ఆధ్వర్యంలో కేకును కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో కుడేరు మండలం వైసిపి యూత్ పాల్గొన్నారు.

# సింగంపల్లి గ్రామంలో వైసిపి గ్రామ కమిటీ ఎన్నిక



ఆత్మకూరు, అక్టోబర్ 23 (అనంత ప్రభ)
ఆత్మకూరు మండలం సింగంపల్లి గ్రామంలో గురువారం రోజున వైసిపి మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కన్వీనర్ బాల పోతన్న, వైస్ ఎంపీపీ విజయ్ కుమార్ నాయక్ గ్రామ కమిటీ ఎన్నిక చేశారు. ఈ కమిటీ నందు గ్రామ కమిటీ అధ్యక్షులు మన్నల పోలన్న, ప్రధాన కార్యదర్శి పి. పోలన్న, (బిసి) బోయ, వై. దామోదర్ (ఎస్టి) ఎరుకుల, జి. లింగప్ప బోయ, జి అఖిల భర్త బొమ్మయ్య, కార్యదర్శులు జి. రఘు, వై. రామాంజనేయులు, ఏ. ఆదినారాయణ, పెద్దకోట్ల, నారాయణమ్మ,లను ఎన్నుకున్నారు.

# చెత్తను క్లీన్ చేపిస్తున్న టిడిపి నాయకులు సుధాకర్



శింగనమల, అక్టోబర్ 23 (అనంత ప్రభ)
ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీఆదేశాల మేరకు
సింగనమల మండల పరిధిలోని చిన్న జలాలపురం గ్రామంలో ఎస్సీ కాలనీలో సైడ్ కాలవలో పేరుకుపోయిన చెత్తను శుభ్రం చేపిస్తున్న చిన్న జలాలపురం టిడిపి నాయకులు సుధాకర్

# విచారణ వివరాలను బహిరంగంగా వెల్లడించాలి



పుట్టపర్తి, అక్టోబర్ 23 (అనంత ప్రభ)
శ్రీ సత్య సాయి జిల్లా ఐసీడీసీ కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తున్నటువంటి అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నటువంటి ఐ సి డి సి సీనియర్ అసిస్టెంట్ నారాయణరెడ్డి గారి విచారణ వివరాలను వెల్లడించాలని ధర్మవరం పట్టణంలోని ప్రగతిశీల విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర మాట్లాడుతూ కొద్దిరోజులుగా అనేక దినపత్రికలలో విద్యార్థి సంఘాలగా అధికారుల కు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది అవినీతి అక్రమాలకు పాల్పడినట్లు ప్రచారం జరుగుతున్నటువంటి వాటిని ఆధారంగా తీసుకొని ఐ సి డి సి రీజినల్ డైరెక్టర్ ఆర్జెడి రోహిణి గారు అక్టోబర్ 13వ తేదీన విచారణ చేపట్టడం జరిగింది. అయితే విచారణ జరిగి దాదాపుగా పది రోజుల గడుస్తున్న కూడా ఇంతవరకు ఆయన యొక్క విచారణ వివరాలను బహిరంగంగా%ష్ట్ర% ప్రకటించడంలో అధికారులు విఫలం అయ్యారని తెలిపారు ఇప్పటికైనా విచారణ చేసినటువంటి వివరాలను బహిరంగంగా వెల్లడించాలని ప్రగతిశీల విద్యార్థి సంఘం కోరుచున్నాము లేని పక్షంలో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మహేష్, ఆనంద్, సురేష్, గిరి తదితరులు పాల్గొన్నారు